
# నమ్మిన ప్రాణి

శ్రీచారి

"నువ్వు దొంగతనం చేసినావోయ్! మాయ మాటలు చెప్పి తప్పించుకో లేవు."

"ఔనని ఒప్పుకొని కాళ్ళపైబడి మన్నింపు కోరుకో ఏదో ఒక దోవ చేస్తాం"

నిందల తీవ్రత ఎక్కువవుతున్న కొద్దీ అయ్యాసామిలో సహనం నశించింది "అపండ్రా వెధవల్లారా" అని గట్టిగా అరవాలని పించింది



ఏదీ? అలా అరిచే అవసరమున్నా అన్ని పాత్రలూ విలన్, హీరో, రచయిత అదుపులో ఉన్న సినిమా కాదు హీరోనే నెగ్గడానికి

ఇది గ్రామ న్యాయస్థానం. ఒక్కొక్క రచయిత ఒక్కొక్క పాత్రను రచించినట్లు అడబడే జగన్నాటకం న్యాయాన్ననుసరించి కాదు స్థాన విలువను బట్టి మాటా మంచీ జరగా లక్కడ. అయ్యాసామి స్థాన విలువ చిట్టచివర ఒకట్ల స్థానం అందునా రైతుల అవసరం కొద్దీ దొంగతనం కేసు మోపి, గ్రామ న్యాయస్థానం ముందు దోషిగా నిలబెట్టబడిన అతని స్థాన విలువ ప్రస్తుతం పూజ్యం.

మరి, అలాటప్పుడు ఎలా అరవగలడు? న్యాయం అతని గుండెలో కన్నీరు కార్చుతూ ఉంది ద్విపాత్రాభినయంలా అతని అంతరంగంలో ప్రతిఘటించే ఘోష పెల్లుబుకుతూంది. మాట్లాడే భాషలో అణకువ, వినయము ఉట్టి పడుతూ ఉంది అవసరం లేని వాటిని పెంట దిబ్బల్లో పారవేయడం రైతులకు అలవాటయితే, అలా పారవేయబడిన వస్తువులను తీసికెళ్ళడం తమ వంశపారం పర్యంగా వస్తున్న హక్కు! ఇందులో తను దొంగతనం చేసిన ప్రసక్తే లేదు.... రాముని తిరిగి తీసికోవాలను కుంటే తీసికోవచ్చు తను మాత్రం దొంగ కాదు" అని మరీ మరీ చెప్పుకున్నాడు.

పెద్దగా గుర్తింపులేని చౌకబారు వస్తువులు ఒక మోస్తరుగా అరిగితే వాటిని మూల వేయడం సంపన్నులు తమ గొప్పతనంగా భావిస్తే - అలాంటి గొప్పతనం కోసం జబ్బు చేసి, స్పృహతప్పి అచేతనంగా పడిపోగానే, దాని స్థితిగతులు గమనించే ఓపికలేక సేవ జేస్తూ కూర్చోవడం నలుగురిలో నామోషీగా భావించి, పెంటదిబ్బల్లో పారవేయబడిన రెండు రోజుల ప్రాయపు లేగ దూడ రాము.

గ్రామాంతం వెళుతున్న అయ్యాసామి, పెంట దిబ్బల్లో అచేతనంగా పడిఉన్న లేగదూడను చూచి, ఇంకా అందులో జీవాత్మ బొందిని వదలి వెళ్ళలేక యాతన పడుతూన్నదని గ్రహించి, యజమానుల కర్కశత్వాన్ని తిట్టుకుంటూ తన వెచ్చని కౌగిలిలో ఇమిడ్చి తెచ్చి రాత్రింబవళ్ళూ సేవ జేసి, 'రామూ! నా చిన్నారి-రామూ' అని ముద్దుగా పిలుస్తుంటే లేగ దూడ గంతులేస్తుంటే మురిసి పోయాడు.

ఇది తెలిసిన రైతులు, తమ దయాదాక్షిణ్యాలపై జీవించ వలసిన అయ్యాసామి స్వేచ్ఛగా బ్రతకడం సహించలేక ఇది మంచి అవకాశముగా భావించి, రాముతో సహా అయ్యాసామినడివీధిలో న్యాయానికి నిలబెట్టేరు.

మాటకారి రైతులందరూ అయ్యాసామిని ఒకరు నిలిపిన వెంట మరొకరు ఘాటైన మాటలతో దొంగగా ఒప్పుకోమన్నట్లు వేధించ సాగేరు రిహార్సల్స్ స్టేజి అనుభవం లేని నటుడిలా

చచ్చిందని పెంట దిబ్బల్లో పారేసినాము నిజమే! బతికింది గాబట్టి నిన్నడగతా ఉండాము. చచ్చుంటే నిన్నడగతామా?" నోరు జారేడు ఒక అమాయకుడు- ఇదే అదనుగా ఆ తీగను పట్టుకొని డొంకంతా కదిలించేశాడు తను దొంగకాదని అయ్యాసామి

ఈ తెలివి క్రింది వాళ్ళకు ఉంటే పైవాళ్ళు తమపై స్వారి చేయడం ఎప్పుడో మానుకొని ఉంటారనేది వాస్తవం- ఎదుటి అమాయకత్వాన్ని ఎంతగా ఎత్తి చూపితే అంతగా తమ ఆధిక్యత పెరిగి పోతుంది ,ఈ మధ్య న్యాయాన్ని ఏ మూలనైనా నెట్టేయవచ్చు అని ఊహించని రైతులకు అయ్యాసామి తెలివి వడిసెలతో వేసిన రాయి దెబ్బే అయింది సాఫీగా సాగుతున్న న్యాయం ఊపు అందుకుంది

పద్మవ్యూహంలో అక్రమ మార్గంలో తిరగబడ్డ వీరుల్లా ఎగబడ్డారు రైతులు

"మాటా పలుకు తెల్లోణ్ణి మాట్లాడించి కొట్టాలి, మాటలు నేర్చినవాణ్ణి మాట్లాడించకనే కొట్టాల్రా!"

వాడేమన్నా పెద్దా చిన్నా అని ఎంచతా ఉండాడేమో చూడు వాడు జెప్పేదే న్యాయం ఇందురు పెద్దమణుసులు సెప్పేది న్యాయం గానట్టు "

'సరేలే' వాడు యానాడు మన మాట వినినాడు-ఈ నాడు వినేదానికి ఈ దెబ్బ మాభూముల్లో బతికి ఉణ్ణి కని ఒదిలేస్తే సద్దో,

సంగటో పోస సాకినాం ఇప్పుడీడు అద్దం తిరిగి అందర్నీ అదరగొడతా ఉండాడు

నాలుగు రూకలు మిగిలినట్లుంది అదీ వాడి తలబిరుసుతనం వాడితో మాట్లాడితే ఇంక కుదిరితిందా? మాటకు మాట ౧౼౼ ఉంటాడు నాలుగు తన్నండ్రా ఎవడొస్తాడో జూచు కుందాము అంటూ తలొక మాట మాట్లాడేరు కడసారి మాటకోసం కాచుక్కూచుని అందు బాటులో ఉన్నవారు అందుకుని నాలుగు పీకేశారు అయ్యాసామిని

రాము అంబా అని అర్థించిందే కాని అయ్యాసామి కుయ్! కయ్ మనలేదు

ఈనాయాలికి ఇట్టాగే కావాల్లే పెద్దోళ్ళతో సరిసమానంగా వాగద్దురా అంటే ఇన్నాడా? సామీ ఇంక వాడితో ఒద్దు మీరు ఎట్టాగా జెబితే అట్టాగే మీకాళ్ళకాడ బతికేవాళ్ళం వాణ్ని వదిలేయండి ఎదవ ఎందుకూ దండగ గుండెలో ఎగసపడే రక్తాన్ని అదుపుచేసుకుంటూ ప్రాధేయపడ్డాడు పారోడు

దేవుడికైనా దెబ్బే గురువు అనే నానుడు నీతి నిజమని నమ్మే అందరి ఒళ్ళూ చల్లబడింది ఎవరి చెమట వారు హాయిగా తుడుచుకున్నారు ఒకరి ముఖాలొకరు చూచుకుంటూ సైగలతో మాట్లాడుకుంటూ చిన్నగా నవ్వుకున్నారు

అయ్యాసామి చినిగిన గుడ్డలను గమనించే ఓపిక లేక నిస్సహాయంగా తలొంచుకుని నిలబడ్డాడు అతని మనస్సులో న్యాయాన్యాయాలకు తీర్పు జరిపించి అన్యాయానికి శిక్ష వేసి అమలు జరుపుకుంటున్నాడు

దూడను దొంగలించింది తప్పు అని ఒప్పుకుని యాభై రూపాయలు అపరాధం కట్టి పోవాలి గ్రామ న్యాయం నిర్ణయించింది

ఉరుము ఉరిమి ఎడుగు పడితే ఎట్టాసామి! దూడను వదిలేస్తా ఉండాము అపరాదం కాసులు కొంచెం తగ్గించుకోండి క్రోడు ప్రాధేయపడ్డాడు

ఊఁ ముప్పై

అయ్యాసామితో వచ్చిన పారోడు క్రోడు దున్నోడు పంచాయితీ ముందుకు వచ్చి దొంగతనం చేసింది తప్పు అని చెంపలేసుకుని అపరాద రూకలు చెల్లించడానికి గడువు తీసుకొని రాముని అక్కడే వదిలి పెద్దల సెలవు తీసుకొని వెనుదిరిగారు

ఊరు దాటేవరకు మౌనంగా నడుస్తున్నా అందరి మనస్సు గింజాకుంటూ ఉంది అయ్యాసామి మనస్సు మరీ ఎక్కువ

పడీపడీ లేసా ఉంటే పరుగేం పరుగెయ్యగలవురా! నలుగురూ చుట్టుకుంటే మన నాలు క్కొంపలు నలిగిపోతాయి వాళ్ళపైన ఎదురుతిరిగేదానికి నాకు చేతకాక పోయిందా? వాళ్ళు చెప్పింది ఊకొట్టరా ఎదవా అంటే వింటివా? రేపు నా కయ్యిలో కాలు పెట్టద్దంటే ఇల్లు దాటేదానికి నీవల్ల అయితిందా? వాళ్ళతో యవ్వారం పెట్టుకొని బిడ్డల్ని అన్నేయం చెయ్యొద్దురా ముట్టాల్ చెట్టుకొకరు పుట్టకొకరు పోయి అడక్కతినకుండా చూచుకోరా అంటూ దారిపొడువునా అదరగొట్టేశాడు పారోడు

ఊరు జేరేంతవరకు ఒక్కొక్కరు తాము రైతులతో పడిన పాట్లు తమపై వాళ్ళు చేసిన దౌర్జన్యాలు వాడెంత? వీడెంత? అనే ధోరణిలో పేదవాళ్ళ కోపమంతా పెదవులపై పులుముకున్నారు

ఇంటికొచ్చి పైగుడ్డ పంచనేసి నడుం వాల్చేడు అయ్యాసామి భార్య వచ్చి వివరాలడిగితే కండ్లలో కండ్లుగలిపి రోదించి జవాబిస్తాదేగాని జరిగింది వివరంగా చెప్పనంటాడు

మనయ్య ఎడత్తండాడు అంటూ రంగడు ఆడుకుంటున్న అక్కకూ తమ్మునికి చెప్తే ముగ్గురూ పరుగెత్తుకొచ్చి నాయన్ని జూచేరు

* * * *


రోడు కు నాలుగు కిలోమీటర్ల దూరాన కాలిబాట చివరన రాళ్ళగుట్టకిందికి విసిరివేయబడ్డట్టు నాలుగుకొంపలు వాటపేరే గుట్టకింద కొంప తాతల కాలంనుండి ఆ నాలుకొంపలు తరగనూ లేదు పెరగనూలేదు ఆ చుట్టు ప్రక్కల రైతులు అక్కడున్న తమ పొలాలను పండించలేక ఆ నాలుగు కొంపలవాళ్ల చేత పనులు చేయించుకుంటూ తమ చెప్పు చేతల్లో ఉంచుకున్నారు అక్కడ ఎవరికీ చదువు రాదు చదువుకునే అవకాశమూ వారికి లేదు చిన్న నాటి నుండి యజమానుల చాకిరీంతోనే సరిపోయేది జీవితం అక్కడ ఎవరికీ తమ తలిదండ్రులు పేర్లు పెట్టి ఎరుగరు బిడ్డల్ని కనడమే వారికి స్పష్టపరంగా తెలుసు వారు పెరుగుతుంటే నల్లగా ఉంటే క్రోడని గూనిగా ఉంటే గూనోడని ఆకారాన్ని అవసరాన్ని బట్టి పేర్లు పెటే వారు

అయ్యాసామికి కొంత వయసు తెలివి రాగానే తన పేరు గుంటడు అని తెలిసి ఆ పేరును ఊడబెరికి తనకు తానుగాపెట్టుకున్న పేరు అయ్యాసామి

ఉదయం అయ్యాసామి అయిదు గంటలకే నిద్రలేచి పశువులకు గడ్డి తినిపించడము అలవాటు ఒకసారి రైతుల వద్ద బంద చాకిరీ చేయలేక ఎదురు తిరిగే అంతరాత్మకు ఒదార్పుగా కుప్పం వైపు వెళ్లిపోయాడు అక్కడ గ్రామాల్లో పశువులపై చూపుతున్న శ్రద్ధను గమనించాడు మూగ ప్రాణులు అక్కడ పొందుతున్న ఆనందానికి ప్రభావితుడై అక్కడే కొన్నాళ్ళుండి పశువైద్యం పశువులను మేపే పద్ధతులను నేర్చుకొన్నాడు


రైతుల వద్ద నలిగిపోయి జబ్బుపడి బక్కచిక్కిన పశువులను కొని రాత్రింబవళ్ళు వాటికి సేవ చేసి బలాన్ని పుంజుకోగానే మంచి రేటుకు అమ్ముకొనేవాడు ఈ వృత్తి తన పాలిట స్వేచ్ఛా జీవన సంజీవన వృత్తిగా భావించి ఆనందంగా జీవించేవాడు అయ్యాసామి

రాముని తలుచుకోగానే మనస్సంతా బాధ అలుముకుంది పాలివ్వలేని తల్లికి బిడ్డెందుకు అనే



# ధర్మపథం

# దేహ-బుద్ధి బలపరీక్ష




దేహబలం కంటె బుద్ధిబలమే గొప్పదన్న సంగతి అందరికీ తెలుసును దీనికి ఉదాహరణంగా తన బుద్ధి బలం వల్ల చెవుల పిల్లి తన చావును తప్పించుకుని మృగరాజైన సింహాన్నే చంపగలిగిన నీతి కథ ప్రసిద్ధంగా ఉన్నది. కటకంపై దాడి వెడలిన కృష్ణరాయలు తనకు ఓటమి కలుగుతుందేమో అని సందేహిస్తూ ఉండగా కుశాగ్రబుద్ధి అయిన తిమ్మరుసు మంత్రి, యుద్ధం అక్కర లేకుండానే విజయాన్ని సాధించిన వృత్తాంతం ప్రసిద్ధం.

ఈ రెండిటి తారతమ్యాన్ని పరీక్షించే ఒక గాథను ఇక్కడ ఉదాహరిస్తున్నాను.

ఒక భూస్వామికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్దవానికి చదువు అబ్బింది. కాని, చిన్నవానికి అబ్బ లేదు. పెద్దవానికి విద్య నేర్చుకోవడంలో ఆసక్తి ఎక్కువ. చిన్నవానికి ఇంటి పనులలోనూ, పొలం పనులలోనూ ఆసక్తి అధికం. ఇది గమనించి తండ్రి పెద్దవానికి పెద్ద చదువులు చెప్పించాడు. చిన్నవానికి పొలం పనులు అప్పగించాడు. పెద్దవాడు ఉన్నత విద్యల నభ్యసించి, కాలేజీలో తాను నేర్చిన విభాగానికి ప్రధానాచార్య పదవి సంపాదించి, పరిశోధనలు చేస్తూ కీర్తిప్రతిష్ఠలు సంపాదించాడు. ఇంటిలో ఉన్నప్పుడున్నూ ఏవో పుస్తకాలు తిరగ వేస్తూ కాలం గడిపేవాడు.

చిన్నకొడుకు 'చాలా శ్రమపడి పని చేస్తూ వుంటే, పెద్దకొడుకు రెండు మూడు గంటలు కాలేజీలో పని చేసి వచ్చి, నిశ్చింతగా విశ్రాంతి తీసుకోవడం, ఏ పనీ చెయ్యకపోవడం తల్లికి కొంత చికాకు కలిగించేది. ఆమె తన మనో భావాన్ని దాచుకోలేక ఒకనాడు భర్తతో "మీరు పెద్దబ్బాయికి కూడా ఏదో పని చెప్తూ వుండండి. చిన్నవాడొక్కడే శ్రమ పడుతున్నాడు" అన్నది. ఆమె అభిప్రాయాన్ని గ్రహించి ఆయన "ఏమి పని చెయ్యాలో చెప్పు. నేను చేస్తాను" అన్నాడు. ఆమె మరి మాటాడలేదు.'

నాటి రాత్రి కొడుకు లిద్దరూ నిద్రపోతూ ఉండగా తండ్రి రెండు వెన్న ముద్దలను తెచ్చి మెదడుకు సూటిగా ఉండేటట్లు వారి తలలపై ఉంచి, భార్యను వాళ్ళ గదిలోనికి తీసుకొని వెళ్ళి, ఆ వెన్న ముద్దలను గమనిస్తూ ఉండమన్నాడు. ఆమె చూస్తూ ఉండగా, కొంచెం సేపటికి పెద్దవాని తల మీది వెన్న కరిగిపోయింది. చిన్నవాని తల మీదిది అలాగే ఉండిపోయింది కరిగిపోక. అప్పుడు ఆయన భార్యతో "చూడు పెద్దబ్బాయి శరీరానికి విశ్రాంతి ఉన్నా, మెదడుకు విశ్రాంతి ఉండదు. ఆలోచనలతో ఒక్కొక్కపుడు నిద్రయే పట్టదు. మెదడు వేడి ఎక్కిపోయి ఉంటుంది. ఆ వేడి వల్లనే వెన్న కరిగిపోయింది. చిన్నవాడి శరీరం కొంత శ్రమకు గురి అయినా, మెదడుకు ఆలోచన ఉండదు. వాడు నిర్విచారంగా, హాయిగా నిద్ర పోగలడు. పెద్దవాడికి వాని మెదడు పనే ఎక్కువ" అని అన్నాడు.

ఆమె మరి మాటలాడ లేకపోయింది

—బులుసు వేంకటరమణయ్య

## నమ్మిన ప్రాణి

పావన అతనికి రాముని పోషించలేని వారికి నోరులేని లేగ దూడ ఎందుకు? అనుకొనేవాడు పదే పదే రాము ఎట్లున్నాడు అనేదే అతని దినచర్య అదృష్టవశాత్తు రాము యజమాని పిన పెద్దింటి చెంగయ్య ఎదురుపడి ఓర్నాయాలా అదింకా బతికుందంట్రా పొద్దనొస్తా జూస్తి గొరస్తా (ఊపిరాడక తన్నుకుంటూ) ఉండిందిరా పో పోయ్ తెచ్చుకో అన్నాడు

న్యాయస్థానంలో తనకు జరిగిన అవమానం ఎక్కడపోయిందో ఏమో మనస్సు కట్లు తెంచుకొని పరుగెత్తింది కియ్యాకాలవని చూడకుండా పరుగెత్తి రాముని జేరుకున్నాడు

నిజమైన జీవితం కోసం నేర్చిన విద్య ధర్మమయిన జీవితాన్ని ఇస్తుందనేది ఈ జీదవారిలో ప్రస్ఫుటిస్తూనే ఉంటుంది

పశువులకొట్టంలో గెంజరం పేడ రొచ్చు కూడా ఉంది అక్కడ పడి ఉన్న రాము చచ్చే స్థితిలో ఉంది ఏ స్థితిలో ఉందో గమనించే దిక్కు లేదక్కడ చేత్తో జవిరి ఎత్తుకొని పైగుడ్డతో తేమంతా తుడిచి రొమ్ము కదుంకొని తల్లి గుండె వెచ్చదనాన్ని కలిగించాడు అయ్యాసామి.

రాము ఆత్మ బొంది నుండి వేరుపడడానికి సిద్ధమవుతూన్న సమయాన. గుండెలో నెత్తుటి తడి ఆరిపోతూ ఆత్మ పంచభూతాల్లో ఒక్కొక్క దాని నుండి విముక్తి చెందాలని కొట్టుకలాడుతున్న వేళలో కళ్ళు దీనంగా కన్నీళ్ళు కార్చాయి ఆ దీనత్వం తనలో ప్రవేశించి బీజప్రాయమై మొలకెత్తి కారుణ్యాన్ని మొగ్గలుగా దొడిగించి హృదయాన్ని ప్రేమపూరితం చేసిన రాము అంటే ఎనలేని ప్రేమ అయ్యాసామికి

వారానికి మేపమన్నారు

అలా కుదరదన్నాడు –

ఉచితంగా తీసికో పొమ్మన్నారు

తనకు ఒద్దన్నాడు ఈ ముళ్ళ చెట్లులాంటి మనుషుల మధ్య గాలి వాటుకి కొమ్మ ఊగినా ముల్లు గుచ్చుకోకుండా నడిచి పోవాలనే ధ్యాసతో రామునిపై తనకు సర్వాధికారాలు ఉండాలనే కోరికతో రాముని వెలగట్టి కొనుక్కొన్నాడు

తను చక్రవర్తి అయి కోపగిస్తే రాము తన సేవకుడు తను ఆనందంగా కబుర్లు చెబుతుంటే రాము తన స్నేహితుడు– తను తింటూ రాముకి తినిపిస్తుంటే రాము తన బిడ్డడు

నోరులేని జీవాలను తన అవసరం కోసమయితేనేమి తన తోడు కోసమైతేనేమి మచ్చిక చేసి పెంచుకోవడం ఒక అలవాటయితే– ముద్దుగా మురిపెంగా వాటికి తన ఇష్టమైన పేరు పెట్టుకొని పిలిచి రప్పించుకుని మురిసిపోవడం ఒక ఆనందం

తనకు విజయం చేకూర్చిన రామును ఎవరికీ అమ్మేవాడు కాడు 'రామూ రా పో ఇంటికి అని చెప్పగానే రాము అక్షరాలా అలా నడుచుకోవడం చూచి ఎనలేని ఆనందం అనుభవిస్తాడు అయ్యాసామి □